## నరునికి యేసు నూతనమైన మార్గమేనా?

I. పాత క్రొత్త మార్గాలు ఒకటేనా?

1. జంతువు యొక్క ________ పాత విధానంలో యాజకుడు ప్రాయశ్చిత్తం జరిగించేవాడు. లేవీ. 4:30, 31
2. అది కేవలము_____________ యున్నది ( హెబ్రీ. 10:1) అది________ను తీసివేయలేనిదై ఉంది. హెబ్రీ. 10:4
3. క్రొత్త నిబంధన విధానంలో ప్రాయశ్చిత్తము యేసు యొక్క____________. హెబ్రీ. 10:19, 20
4. యేసు యొక్క__________ ద్వారా క్రొత్త నిబంధన అమలులోనికి వచ్చింది (హెబ్రీ. 9:16, 17) ఈ కారణాన్నిబట్టి________________________ ప్రకటింపబడింది. లూకా 24:46, 47

II. నూతన మార్గము బోధింపబడునట్లు ఏమి సిద్ధపాటు జరిగింది?

1. వాక్యము ________________ నుండి బయలు వెళ్లునని దేవుడు వాగ్దానం చేశాడు. యెషయా 2:3
2. మొదట ________ లోను, యూదయ, సమరయ, భూదిగంతములవరకును అపొస్తలులు సాక్షులైయుండునట్లు __________________తో పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదికి వచ్చును. అపొ. 1:8
3. ఆత్మ వచ్చినప్పుడు వారికి ___________________ బోధించి, యేసు వారికి బోధించిన___________________ వారికి జ్ఞాపకము చేసి (యోహాను 14:26)______________ సత్యములోనికి వారిని నడిపించును. యోహాను 16:13
4. పెంతెకొస్తు దినమున యెరూషలేములో (అపొ. 2:5) వారు ____________ (అపొ. 2:4) నిండుకొనినవారై యేసుకొరకు వారు సాక్షులైయుండసాగారు. అపొ. 2:22

III. పాపక్షమాపణ కొరకు ఏమి జరిగించవలసియున్నదని యెరూషలేములో బోధింపనారంభింపబడింది?

1. విశ్వసించినవారిని ________ మరియు యేసుక్రీస్తు నామమున ________ పొందవలెనని పేతురు (వారికి) తెలియజేశాడు. అపొ. 2:36-38
2. యెరూషలేములో బోధింపబడిన సందేశము ____________ జనములకు. లూకా 24:47

IV. అది బోధింపబడినప్పుడు, జనులు ఎలాటి ప్రత్యుత్తరమిచ్చారు? (ఈ క్రింది లేఖన భాగాలన్నీ అపొస్తలుల కార్యాల్లోనివే)

1. 2:41 -- యెరూషలేము___________________________________
2. 8:12 -- సమరయ ___________________________________
3. 8:36-39 -- ఐతియొపీయ______________________________

4. 9:8 -- పౌలు ____________________________________________

5. 10:48 -- కొర్నేలీ____________________________________________

6. 16:33 -- చెరసాల నాయకుడు______________________________


7. 18:8 -- కొరింథు____________________________________________

8. 19:5 -- ఎఫెసు ____________________________________________

V. వారి బాప్తిస్మాన్ని వెంబడించేదేమి?

1. వారు________________ జీవములో నడుచుకోవలసియుంది. రోమా 6:4
2. వారి పాపములు______ (అపో. 2:38), _______ బడ్డాయి. అపో. 22:16
3. వారు__________________________________. మార్కు 16:15, 16

Copyright 1987 - Gospel Light Pub. Co., Delight, AR 71940



స్టడీ షీటును ప్రెసెంట్ చేయడం:

# “నరునికి యేసు నూతనమైన మార్గమేనా?”

“నరునికి యేసు నూతనమైన మార్గమేనా?” అనే స్టడీ షీటు మొదటిగా ఉపయోగించ వచ్చు లేక “పాప మరణములకు మూలమేది?” అనే దానివెంట వాడవచ్చు లేదా “దేవుని సంకల్పమేమి?” అనే పాఠం వెంటనైనా వాడవచ్చు. “దేవుని సంకల్పమేమి?” అనే పాఠంతో ఈ స్టడీ షీటును ఉపయోగించడం ఎక్కువ లాజికల్‌గా ఉంటుంది.

**ఉద్దేశం**

మానవ పాపక్షమాపణకు యేసు రక్తమే ఆధారమని యెరూషలేమునుండి ప్రకటించ నారంభించిందని తెలుపుటయే “యేసు మార్గము” అనే స్టడీ షీటు యొక్క ఉద్దేశం.

**పాఠం సంక్షిప్తంగా**

జంతు బలులు కేవలం నీడయై ఉండి, పాపక్షమాపణను ప్రసాదించలేవనియు, క్రీస్తు రక్తమే నూతనమైనదిగాను, శక్తివంతమైన మార్గంలో నేడు పాపక్షమాపణను ప్రసాదిస్తుంది. తగినంత సిద్ధపాటు జరిగిన తరువాత, క్రొత్త మార్గము యెరూషలేములో ప్రకటింపబడడానికి ఆరంభమయ్యింది. అక్కడనుండి మిగతా లోకానికి వ్యాపించింది. పాపక్షమాపణ అనుగ్రహింపబడే షరత్తులు, అపొస్తలుల కార్యాలలో దాఖలు చేయబడినట్టు యెరూషలేములో బోధింపబడ్డాయి. లోకమంతటిలోను అదే షరత్తులు నెరవేర్చబడవలసి యుంటుంది. అపొస్తలుల కార్య గ్రంథములోని ప్రత్యుత్తరాలన్నీ ఏకరీతిగా ఉన్నాయి. గనుక అందరు అదే పాపక్షమాపణ షరత్తులను బోధించాలి.

---

**పరిచయం**

ధర్మశాస్త్రము కనికరమును ప్రసాదింపలేకపోయిందని మనం గత పాఠంలో నేర్చుకున్నాం. అది కనికరము, కృప, నీతిని ప్రసాదింపగలిగియున్నట్టయితే, ప్రభువైన యేసు అనవసరమైన నిష్ప్రయోజనమైన మరణం పొందియున్నట్టే. ఎరుగకయే పాపం చేసినప్పుడు పాత నిబంధనలోని వారు ఏమి జరిగించారో ఈ పాఠంలో పరిశీలన చేసి చూద్దాం. నూతనమైన మార్గం లేక క్రొత్త నిబంధనలో పాపక్షమాపణ నిమిత్తం మనము

ఏమి జరిగించాలో కూడా యిక్కడ మనం చదువబోతాం.

## I. పాత, క్రొత్త మార్గాలు

ఈ పాఠ్య భాగంలో పాత నిబంధనలోని క్షమాపణ, క్రొత్త నిబంధనలోని క్షమాపణ ఒకే విధమైనదో కాదో ఆలోచన చేద్దాం. [వెనుకవైపు పేజీకి ఎడమవైపున సీనాయి కొండను గీసి, దానికి పైగా "పాత నిబంధన" అని వ్రాయి.]

1. సామాన్య జనుల పాపానికి పరిహారంగా ఉండునట్లు యాజకులు ఏమి చేసేవారు? [లేవీ. 4:30, 31 చదువు.] జంతువులో దేనిని యాజకులు క్షమాపణ నిమిత్తం వినియోగించేవారు? ["రక్తము" అనే పదంతో ఖాళీని పూరించు.]

2. జంతువు యొక్క రక్తము పాపక్షమాపణను ప్రసాదించిందా? [హెబ్రీ. 10:1 చదువు.] జంతువు రక్తము కేవలం ఏమైయుంది? ["ఛాయ" అనే మాటతో ఖాళీని పూరించు.] నీడకు ఏదైనా సారము ఉంటుందా? లోతైన గోతిని వంతెనమీద దాటతావా? లేక నీడమీద దాటతావా? నీడ ఏమి చేయగలదు? వాస్తవమైన స్వభావాన్ని నీడ కేవలం సూచించదా?

[హెబ్రీ. 10:4 చదువు.] జంతువుల రక్తము దేనిని తీసివేయలేదు? ["పాపములు" అనే పదంతో ఖాళీని పూరించు] జంతువుల రక్తం – సిలువలో చిందించిన క్రీస్తు రక్తమనే వాస్తవాన్ని సూచించే నీడ మాత్రమే. [స్టడీ షీటువెనుక ఒక సిలువను, సిలువ యొక్క నీడను గీయుము. 132వ పేజీ చూడు.]

3. పాపక్షమాపణకు నూతనమైన మార్గమేది? [హెబ్రీ. 10:19, 20 చదువు.] పాపక్షమాపణకు నూతనమైన మార్గమేది? ["రక్తము" అనే పదంతో ఖాళీని పూరించు.]

4. ఈ క్రొత్త నిబంధన అమలులోనికి వచ్చినది ఎప్పుడు? [హెబ్రీ. 9:16, 17 చదువు.] క్రొత్త మార్గము అమలులోనికి వచ్చింది యేసు యొక్క దేనివద్ద? ["మరణము" అనే పదంతో ఖాళీని పూరించు.] యేసు నామమున పాపక్షమాపణ ప్రకటించడానికి ఆరంభం ఎక్కడ జరిగింది? [లూకా 24:46, 47. "యెరూషలేము" అనే పదంతో ఖాళీని పూరించు.]

మనం పాఠంలో నేర్చుకున్నదేమి? పాపక్షమాపణ యొక్క పాత విధానము కేవలం నీడవంటి క్షమాపణా విధానమని, రెండవ దాని క్రిందను, మొదటి దాని క్రిందను పాపక్షమాపణకు క్రీస్తు రక్తమే ఆధారమై ఉన్నట్టును మనం నేర్చుకున్నాం (హెబ్రీ. 9:15). జంతువుల రక్తము కేవలం గురుతు మాత్రమే, అయితే ఆ గురుతు క్రీస్తు రక్తంచే సమర్థించబడింది. ప్రభువైన యేసు సిలువలో మరణించేవరకు ఆయన మరణిస్తాడన్న సంగతిని తెలిసికొనడానికి దేవుడు వేచియుండనవసరంలేదు. సృష్టికి ముందుగానే దేవుడు క్రీస్తు యొక్క మరణాన్ని సంకల్పించి, ముందుగా చూచి, ముందుగా ఎరిగినవాడై ఉన్నాడు (1 పేతురు 1:18–20).

## II. నూతనమైన మార్గం కొరకు సిద్ధపాటు

పాత నిబంధన పరిశుద్ధాత్మ ద్వారా బయలుపరచబడినదై (2 పేతురు 1:19, 20), ప్రభువైన యేసు భూమిమీదికి అవతరించక ముందే దాఖలు చేయబడియుంది. ఆయన మరణానంతరం కూడా ఆయన బోధలు వెంటనే దాఖలు చేయబడలేదు. ప్రభువు యొక్క బోధలను జ్ఞాపకం చేసే ఒక విధానం, నూతనమైన మార్గాన్ని బోధింపనారంభించే ఒక స్థలాన్ని ఏర్పాటు చేసికోవలసియుంది.

1. అంత్య దినములలో ఒకానొక పట్టణంనుండి ప్రభువు వాక్కు బయలువెళ్లునని దేవుడు వాగ్దానం చేశాడు. [యెషయా 2:3 చదువు.] యెహోవా వాక్కు బయలు వెళ్లవలసింది ఏ పట్టణంనుండి? ["యెరూషలేము" అనే పదంతో ఖాళీని పూరించు.] ఇది "అంత్య దినములలో" జరుగుతుంది (యెషయా 2:2). క్రొత్త నిబంధన ప్రకారం, మనం యిప్పుడు అంత్య దినాలలో ఉన్నాం (హెబ్రీ. 1:1, 2), ప్రభువు పునరుత్థానుడైన తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాలలో పేతురు సహితం ఈ విషయాన్ని సూచించాడు (అపొ. 2:1, 14).

2. అపొస్తలులను తమ పరిచర్య కొరకు సిద్ధపరచడానికి గాను ఆత్మ పంపబడతాడని ప్రభువు ముందుగానే వాగ్దానం చేశాడు [అపొ. 1:8 చదువు.] ఆత్మ దేనితో వచ్చాడు, అపొస్తలులు ఎక్కడ సాక్షులై యుండడానికి? ["శక్తితో" మరియు "యెరూషలేము" అనే మాటలతో ఖాళీలను పూరించు. వెనుకతట్టు యెరూషలేమునుండి యూదయ, సమరయ, భూదిగంతములవరకు వాక్యము వెళ్లునట్లు సూచించు. దానికిపైన "యేసు" తరువాత "పరిశుద్ధాత్మ" అని రాయి. 132వ పేజీ చూడు.]

3. ఆత్మ అపొస్తలులను ఎలా సిద్ధపరచుతాడు? [యోహాను 14:26 చదువు.] ఏ మేరకు ఆయన అపొస్తలులకు బోధిస్తాడు, ప్రభువు బోధించినవాటిని ఆయన ఎంతవరకు లేక ఏ మేరకు వారికి జ్ఞాపకం చేస్తాడు? ["సర్వం" అనే పదంతో ఖాళీని పూరించు.] ఎంత సత్యాన్ని ఆయన అపొస్తలులకు ప్రసాదిస్తాడు? [యోహాను 16:13 చదువు.] ఎంత సత్యాన్ని ఆయన వారికి ప్రసాదిస్తాడు! ["సర్వం" అనే పదంతో ఖాళీని పూరించు.]

[కేవలం అపొస్తలులకు ఆత్మ సర్వసత్యం యిచ్చే విషయంలో నేర్చుకునే వ్యక్తికి ఏదైనా ప్రశ్న వస్తే, ఈ వాగ్దానం చేయబడినప్పుడు కేవలం అపొస్తలులు మాత్రమే ఉన్నట్టు సూచించు (యోహాను 13:1-4; మత్తయి 26:20; లూకా 22:13, 14).]

4. ఎప్పుడు ఎక్కడ పరిశుద్ధాత్మ అపొస్తలులమీదికి దిగి వచ్చాడు? [అపొ. 2:4 చదువు.] వారు యెరూషలేములో వేచియుండగా (అపొ. 2:5), ఆత్మ కొరకు కనిపెట్టుడని ప్రభువు వారికి సూచించినట్టే (లూకా 24:49; అపొ. 1:4), వారు ఎవరితో నింపబడ్డారు? ["పరిశుద్ధాత్మతో" అని ఖాళీని పూరించు.] అప్పుడు వారు యేసును గూర్చి సాక్ష్యమియ్య నారంభించారు (అపొ. 2:22).

[వెనుక షీటులో యేసు సమాధి చేయబడి, లేపబడి, ఆరోహణుడైనట్టు గీసి, దీనికిపైన "క్రొత్త నిబంధన" అని వ్రాయి. 132వ పేజీ చూడు.] పస్కా పండుగ గతించిన ఏభై

దినాలకు పెంతెకొస్తు పండుగ (లేవీ. 23:15), మరియు పస్కా పండుగ యొక్క అంతమందు ప్రభువు మృతులలోనుండి లేపబడినందున, ఆయన పునరుత్థానుడైన యాభై దినాలకు పెంతెకొస్తు వచ్చింది. పునరుత్థానుడైన తరువాత ఆయన ఆరోహణం కాకముందు భూమిమీద నలభై దినాలున్నాడు (అపొ. 1:3). ఆయన పరలోకానికి తిరిగి వెళ్లిన తరువాత పెంతెకొస్తు దినం పదిరోజులే ఉండింది. అందువలన, ప్రభువు పరలోకానికి వెళ్లిన పది రోజులలోనే అపొస్తలులమీదికి పరిశుద్ధాత్మను పంపాడు. [దీన్ని సూచించ డానికి వెనుక షీటులో "40 దినాలు" మరియు "10 దినాలు" అని వ్రాయి. 132వ పేజీ చూడు.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? అంత్య దినములలో యెరూషలేమునుండి యెహోవా వాక్కు బయలు వెళ్లడానికి దేవుడు ముందుగా ప్రవచించి సిద్ధపరచాడు. లేఖనాల్లో దేవుడు వాగ్దానం చేసినట్టే (లూకా 24:46, 47), యెరూషలేము మొదలుకొని తన నామమున రక్షణను ప్రకటించడానికి అపొస్తలులను సిద్ధపరచేలా ప్రభువైన యేసు పరిశుద్ధాత్మను వారిమీదికి పంపాడు. ప్రభువు పునరుత్థానుడైన తరువాత వచ్చిన తొలి పెంతెకొస్తు దినాన వారు చేసింది యిదే (అపొ. 2:5, 22).

## III. పాపక్షమాపణ ప్రసాదించబడింది

1. ప్రభువైన యేసు క్రీస్తు నామమున రక్షణ మార్గాన్ని తొలిగా ప్రకటించినవాడు పేతురు. తామేమి చేయాలో అతని అడిగినవారు సీనాయి కొండనుండి బోధింపబడిన దానిని నెరవేర్చడానికి అవసరమైన దానిని గూర్చి పేతురు చెప్పవలసి ఉన్నట్టయితే, ఏమి చేయమని అతడు వారికి చెప్పియుండేవాడు? జంతు బలులను అర్పించండని అతడు వారికి తెలియజేసియుండేవాడే. క్రీస్తు యేసు మరణపు నెరవేర్పుతో యేసు రక్తమందు పాపక్షమాపణయనే నూతనమైన మార్గం ఆరంభమైంది. నూతన మార్గం క్రింద పాపక్షమాపణ షరతులేవి? [అపొ. 2:38 చదువు.] యేసునందు విశ్వాసముంచిన వారు, యేసు క్రీస్తు నామమున ఏమి చేయవలెనని చెప్పబడ్డారు? ["మారుమనస్సు పొంది," "బాప్తిస్మం పొందుడి" అనే మాటలతో ఖాళీలను పూరించు.]

2. జంతుబలులను అర్పించుడని పేతురు వారికి ఎందుకు చెప్పలేదు? ప్రభువైన యేసు సిలువపై మరణించినప్పుడు పాత మార్గం అంతరింపజేయబడింది. యెరూష లేములో నూతనమైన మార్గమునకు ఆవశ్యకతలు పేతురు ప్రకటించాడు. [లూకా 24:47 చదువు.] యెరూషలేములో పేతురు ప్రకటించిన ఈ సందేశం ఎవరికి? ["అందరికి" అనే మాటతో ఖాళీని పూరించు. వెనుక షీటుపై "సమస్త జనులు" అనే దానిక్రింద "మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుడి" అని వ్రాయి (అపొ. 2:38).]

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? ప్రభువైన యేసు రక్తము వారి పాపములనుండి వారిని శుద్ధీకరించునట్లు, యేసునందు విశ్వాసముంచినవారు ఈ నూతనమైన మార్గంలో మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందవలసినవారై ఉన్నారని మనం నేర్చుకున్నాం.

## IV. ప్రత్యుత్తరాలు

యెరూషలేములో ప్రకటింపబడిన వర్తమానమే వారికిని ప్రకటించగా, లోకంలోని తక్కిన జనం ఎలా ప్రత్యుత్తరమిచ్చారు? వారందరు అదే విధానంలో ప్రత్యుత్తరమిచ్చారా? పాపక్షమాపణ పొందడానికి చేయవలసినదిగా ప్రతి సందర్భంలోను ప్రకటింపబడిందేదో అపొస్తలుల కార్యాలు మనకు తెలుపలేదు గాని, వారు ఎలా ప్రత్యుత్తరమిచ్చారో ఆ సంగతిని తెలిపింది. యెరూషలేములో ప్రకటింపబడింది ఏదో లోకమందంతట అదే ప్రకటింపబడుతుందనే అభయమియ్యబడినందున, ప్రతి సందర్భంలో పాపక్షమాపణ షరత్తులు దాఖలు చేయనవసరం లేదు. మిగిలిన లోకమంతటికి ఏమి ప్రకటింపబడిందో తెలిసికొనడానికి, యెరూషలేములో ఆరంభమందు ఏమి ప్రకటింపబడిందో దానిని మాత్రమే ఒకడు తెలిసికోవలసియుంటుంది.

బెంగళూరులో ఆరంభించి, పుస్తకంలో చూపబడిన ధర ప్రకారం ఒక ప్రత్యేకమైన వ్యాక్యూమ్ క్లీనర్‌ను డెమాన్‌స్ట్రేట్ చేస్తూ భారత దేశమంతటను అమ్మడానికి సేల్స్‌మెన్‌ను నియమించుకున్న వ్యాక్యూమ్ క్లీనర్ కంపెనీ మేనేజరుతో దీన్ని పోల్చవచ్చు. ఏమి జరిగిందో ఆ వ్యక్తి చెప్పేది ఈ క్రింది విధంగా చెప్పవచ్చు:

సేల్స్‌మెన్ బెంగళూరుకు వెళ్లి వ్యాక్యూమ్ క్లీనర్‌ను డెమాన్‌స్ట్రేట్ చేశాడు. బెంగళూరులో కొంతమంది యిష్టపడినవారై, "వ్యాక్యూమ్ క్లీనర్‌కు మేమెంత చెల్లించాలి?" అని అడిగారు. అందుకు, "మూడువేల రూపాయలకు మీరు దాన్ని కొనవచ్చు" అని సేల్స్‌మెన్ జవాబిచ్చాడు. ఆ డెమన్‌స్ట్రేషన్‌తో ఆనందించినవారు ఆ వ్యాక్యూమ్ క్లీనర్‌ను కొన్నారు.

అక్కడనుండి వారు వెళ్లి ఆంధ్రప్రదేశ్‌లో డెమన్‌స్ట్రేట్ చేశారు. ఆ డెమన్ స్ట్రేషన్‌తో ఆనందించినవారు వ్యాక్యూమ్ క్లీనర్‌ను కొన్నారు. అక్కడనుండి వారు మద్రాసుకు వెళ్లారు. అక్కడ జనులు వ్యాక్యూమ్ క్లీనర్లను కొన్నారు.

వ్యాక్యూమ్ క్లీనర్లను కొన్నవారికి విషయాన్ని వివరించినవాడు ఏమి చెప్పాడో – 3000 రూపాయలకు దాన్ని కొన్నవారికి ఏమి చెప్పబడిందో ప్రతిసారి అదే విషయాన్ని వివరించవలసి యుంటుందా? తప్పక అవసరం లేదు.

అలాగే లూకా, అపొస్తలుల కార్యాలను వ్రాస్తూ, పాపక్షమాపణ కావాలని కోరుకున్న వారు, మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందాలని ప్రతి సారి చెప్పనవసరంలేదు. అది గ్రహించవలసిన అవసరముంది, ఎందుకంటే – యెరూషలేములో ఆరంభమందు ప్రకటింపబడినదే సర్వలోకంలోను ప్రకటింపవలసియుంది గనుక. బాప్తిస్మం ద్వారా జనులు తమ ప్రత్యుత్తరాన్ని తెలియజేసినందున, వారు ప్రభువైన యేసు నామమున బాప్తిస్మం పొందవలసినదిగా బోధింపబడ్డారన్న విషయం తేటబడుతుంది.

1–8. జనులు ఎలా ప్రత్యుత్తరమిచ్చారు? [అపొస్తలుల కార్యగ్రంథంలోని ఈ ప్రతి లేఖన భాగాన్ని చదివిన తరువాత – 2:41; 8:12; 8:36–39; 9:18; 10:48; 16:33; 18:8; 19:5 – "బాప్తిస్మము పొందిరి" అనే మాటలతో ఖాళీలను పూరించు.] ప్రత్యుత్తరాలు ఏకరీతిగా ఉన్న కారణాన, వర్తమానం కూడా ఏకరీతిగా ఉండి తీరాలనే

వాస్తవం సూచింపబడుతుంది. రక్షింపబడడానికి వారు ఏమి చేయాలని ప్రతిసారి చెప్పబడ్డారో, ఆ విషయం బయలుపరచబడకపోయినా, వారి ప్రత్యుత్తరము యొక్క దృఢత్వం – యెరూషలేములో ఏమి ప్రకటింపబడిందో, అంతటను అదే ప్రకటింపబడి యున్నట్టు తప్పక సూచిస్తుంది.

ఈ భాగంలో మనం నేర్చుకున్నదేమి? ఎక్కడ వాక్యం ప్రకటించినా, అందరును ఒకే విధంగా ప్రత్యుత్తరమిచ్చారని మనం నేర్చుకున్నాం.

## V. బాప్తిస్మం తరువాత

1. ఒకడు బాప్తిస్మం పొందిన పిమ్మట ఏమి ఎదురు చూస్తాం? బాప్తిస్మం పొందిన వ్యక్తి జీవించవలసిన విధానమేమి? [రోమా 6:4 చదువు.] బాప్తిస్మం పొందిన వ్యక్తి ఏ విధమైన జీవితం జీవించాలి? ["నూతన జీవము" అనే మాటతో ఖాళీని పూరించు.]

2. ఒక వ్యక్తి బాప్తిస్మం ఎందుకు పొందాలి? [అపొ. 2:38 చదువు.] విశ్వాసులు మారుమనస్సు పొంది బాప్తిస్మం పొందాలని పేతురు చెప్పింది ఏ కారణం కొరకు? ["పాపక్షమాపణ" అనే మాటతో ఖాళీని పూరించు.] తన పాపములను కడిగివేసికొనుటకు తార్సువాడైన సౌలుకు (తరువాత అపొస్తలుడైన పౌలు అని పిలువబడిన) ఏమి చేయాలని చెప్పారు? [అపొ. 22:16 చదువు.] లేచి బాప్తిస్మం పొందుమని చెప్పబడినప్పుడు అతని పాపాలకు ఏమి జరుగుతుందట? ["కడిగివేయబడతాయి" అనే మాటతో ఖాళీని పూరించు.]

3. సర్వలోకానికి వెళ్లి సువార్త ప్రకటింపవలసినదిగా ప్రభువైన యేసు తన అపొస్తలులకు తెలిపాడు. సువార్త ప్రకటింపబడినప్పుడు రక్షింపబడేది ఎవరని ప్రభువు చెప్పాడు? [మార్కు 16:15, 16 చదువు.] సువార్తను నమ్మి బాప్తిస్మం పొందినవారు ఏమి అవుతారని ఆయన తెలిపారు? ["రక్షింపబడతారు" అనే మాటతో ఖాళీని పూరించు.]

ఈ భాగంలో మనం ఏమి నేర్చుకున్నాం? ఒక వ్యక్తి బాప్తిస్మం పొందినట్లయితే, అతడు నూతన జీవితాన్ని జీవించ బద్ధుడైయున్నట్టు మనం నేర్చుకున్నాం. ప్రభువైన యేసునందు విశ్వాసముంచిన ఒక వ్యక్తి, తన పాపముల విషయమై మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందినప్పుడు, అతడు క్షమింపబడతాడు; అతని పాపములు కడిగివేయ బడతాయి; అతడు రక్షింపబడినవాడైయుంటాడు.

## సంగ్రహము

ప్రభువైన యేసు మానవునికి రక్షణ మార్గమైయున్నాడని ఈ పాఠంలో మనం నేర్చుకున్నాం. ఆయన నూతన రక్షణ విధానం ధర్మశాస్త్రం మొదటి నిబంధనలోని పాత విధానం వంటిది కాదు.

I. పాత, క్రొత్త మార్గాలు ఒకటేనా? పాత మార్గం నీడను కోరింది, జంతువుల రక్తాన్ని కోరింది, కాని నూతనమైన మార్గం వాస్తవాన్ని, క్రీస్తు రక్తాన్ని ప్రసాదిస్తుంది. పెంతెకొస్తు దినాన యెరూషలేములో ఈ మార్గం బోధింపనారంభించింది.

II. అది ప్రకటింపబడునట్లుగా నూతనమైన మార్గానికి ఏలాటి సిద్ధపాటు జరిగింది? అంత్యదినములలో యెరూషలేమునుండి తన వాక్కు బయలుదేరునని దేవుడు వాగ్దానం చేశాడు, అపొస్తలుల మీదికి పరిశుద్ధాత్మ దిగివచ్చినప్పుడు అది ఆరంభమయ్యింది. పెంతెకొస్తు దినాన, పరిశుద్ధాత్మ యొక్క సహాయము ద్వారా, వారు సర్వ సత్యములోనికి నడిపింపబడ్డారు. ఆత్మ యొక్క రాకతో, మొదట యెరూషలేములోను, అటు తరువాత లోకమంతటికిని యేసు నామమున పాపక్షమాపణ ప్రకటింపబడేలా వారు సిద్ధపరచ బడ్డారు.

III. పాపక్షమాపణ కొరకు చేయవలసినదిగా యెరూషలేములో ఏమి బోధింపనారంభింపబడింది? పాపక్షమాపణ కొరకు మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందవలసినదిగా పేతురు బోధించాడు.

IV. ఇది ప్రకటింపబడినప్పడు జనులు ఎలా (స్పందించినారు) ప్రత్యుత్తరమిచ్చారు? వారు విశ్వసించి మారుమనస్సు పొంది (అలా చేసినట్టు చెప్పబడియుండవచ్చు లేదా కొన్ని సంఘటనలలో గుప్తమైయున్నట్టు గోచరించవచ్చు) బాప్తిస్మం పొందుట ద్వారా ప్రత్యుత్తరమిచ్చారు (కొన్ని సంఘటనలలో ప్రత్యేకంగా చెప్పబడింది).

V. వారి బాప్తిస్మాన్ని ఏది వెంటాడింది? వారు క్షమించబడ్డారు, వారి పాపములు కడిగివేయబడ్డాయి, వారు రక్షింపబడ్డారు గనుక నూతన జీవితాన్ని జీవించవలసినదిగా వారు ఎదురు చూడబడ్డారు.

ఒకవేళ నేడు పేతురు యిక్కడ నిలిచి ఉన్నట్టయితే, పాపక్షమాపణ కొరకు పేతురు జనులకు ఏమి బోధించియుంటాడని అనుకుంటావు? నీవు వింటున్న ప్రసంగాన్ని ప్రకటించిన ప్రసంగీకులు పేతురు ప్రకటించిన దానినే ప్రకటిస్తున్నారా?

[బాప్తిస్మమును గూర్చి ప్రశ్నలు లేచినట్లయితే, తరువాత పాఠంలో యిది పూర్తిగా చర్చించబడుతుందని నేర్చుకునేవానికి అభయమియ్యి. తరువాత స్టడీకి సమయాన్ని ఏర్పాటు చేసికో.]

## సహోదరులతో సంబంధం కలిగియుండడం

సొవానా, జార్జియాకు జాన్ వెస్లీ వెళ్లినప్పుడు 518 మంది నానా రకాలైన జనులు ధనికులు, ఇండియన్స్, బానిసలు, పేద ప్రజలు ఉన్నారట. వెస్లీ మొదటి ఆదివారం ప్రసంగించేటప్పుడు, కొందరు షూ లేకుండ ఉన్నారట. తాను జార్జియాలో ఉన్నంతకాలం, తరువాత ఆ తరువాత ఆదివారం వెస్లీ పుల్‌పిట్‌పై షూ లేకుండానే కన్పించేవాడట.

Elbert Hubbard
*Little Journeys to the Homes of Great Reformers*

## మనకు ముందుగా యితరులు

ప్రభువు ప్రార్థన చెప్పుతూ "నేను" అని ఒక్క సారికూడా నీవు చెప్పలేవు.

ప్రభువు ప్రార్థనను "నాది" అని ఒక్కసారి కూడా నీవు ప్రార్థించలేవు. ఎందుకంటె ప్రతి విన్నపంలోను యితరులు అందులో చేర్చబడ్డారు. – దాని ఆరంభంనుండి అంతంవరకు "నన్ను" అని అది ఒక్కసారి కూడా అనదు.

తెలియని రచయిత

## యేసు యొక్క హాస్య ప్రవృత్తి

"యేసు ఎప్పుడైనా నవ్వారా?" అని ఒకడు అడిగాడు.

"నాకు తెలియదు, కాని నేను ఎక్కడ ఉండాలో అక్కడ ఉండేలా ఆయన నన్ను ఉంచాడు?" అని బదులిచ్చాడట.

## వ్యక్తిగత పరిచయం విలువ

సంవత్సరాలకు పూర్వం, తన స్నేహితురాలు తనను వివాహం చేసికొనేటట్టు చేయ తీర్మానించుకున్నాడట. సిగ్గుపడే ఈ యువకుడు ప్రతి దినం ఈ ప్రొపోజల్‌తో ఉత్తరం పంపేవాడట. ప్రతి దినం తప్పక ప్రేమలేఖ పోస్టు చేశేవాడు. అది జరిగిన మూడు వారాలకు, చివరిగా, తన స్నేహితురాలు వివాహం చేసికొందట; అయితే ఆమె ఆ పోస్టుమేన్‌ను చేసికొంది!